

# చుట్టరికం

ఎం. మస్తాన్‌రెడ్డి

'ఏమిటండీ! మీ బట్టలు చుట్టకంపు కొడుతున్నాయి?' అన్న అర్ధాంగి అదిలింపుతో పుస్తకంలోంచి చూపులు ఆమెవైపు తిప్పి....

'కంపు అనకుండా వాసన అనలేవు?' అన్నాను చిరాగ్గా.

'అది వాసనైతే మరి ఇదేమిటి?' అంది పైట చెంగు నా మొహంమీద విదిలిస్తూ.

'ఇది సెంటు కంపు' అన్నాను కవ్విస్తూ.

'ఏం వేళాకోళంగా ఉందా?' రెట్టించింది కోపాన్ని ఆహ్వానిస్తూ.

నేను కాస్త తగ్గి, ముందురోజు రైల్లో జరిగిన 'చుట్టోపాఖ్యానాన్ని' పొగాకు వలిచినట్లు ఒక్కొక్క సంఘటన ఆమెకు వివరించాను.

✳ ✳ ✳

విజయవాడలో కృష్ణాఎక్స్‌ప్రెస్ ఎక్కుతున్నప్పుడే అజీర్తితో నాకు చిన్నగా కడుపునొప్పి మొదలయింది. తిన్న డాల్డా మినప గారెలు అరగక భుక్తాయాసంతో అవస్థ పడుతున్నాను.

నాకు ఓ వింతయిన అలవాటు లాంటి బలహీనత ఉంది.

అజీర్ణం చేసి కడుపు రాయిలా అనిపిస్తే, చుట్ట వాసనగానీ, దాని పొగగానీ పీల్చితే చాలు, క్షణాల్లో కడుపు ఖాళీ అవుతుంది. చిన్నప్పటి నుంచీ ఈ బలహీనత ఒక వ్యాధిలా నన్ను పీడిస్తూనే ఉంది.

ఇపుడు చుట్టవాసన గానీ, కనీసం చుట్ట పొగ అయినా ముక్కుకు తగిలితే తప్ప ఈ బాధ నుండి ఉపశమనం పొందలేను.

చుట్టూ పరికించి చూశాను.

నాకు కావలసిన వ్యక్తి కనిపించాడు.

ఓ పల్లెటూరి పెద్దాయన.

కిటికీ పక్కన కూర్చుని, మాటిమాటికీ బయటకు ఉమ్ముతున్నాడు.

'అమ్మా! బయట చినుకులు పడుతున్నాయ్' అంటూ అవతలివైపు కూర్చున్న ఏడేళ్ళ పాప వాళ్ళ అమ్మతో చెబుతోంది.

నా ఊహ కరెక్టే! నాకు కావలసిన వ్యక్తి ఆయనే!

దగ్గరకెళ్ళి పరీక్షగా చూశాను.

సువాసన ముందు స్వాగతం పలికి, నా ఊహను ధృవీకరించింది.

"మీరు చుట్టసాంగులా?' అన్నాను మొహమాటం నటిస్తూ.

అతను మొహమాట పడుతూ నవ్వాడు.

అప్పుడు చూశాను, చుట్టను గట్టిగా పట్టుకునేందుకు పైన, క్రింద ఉన్న ముందు పళ్ళు తప్ప తక్కినవన్నీ ఊడిపోయాయి. చుట్టను పట్టుకుని బాగా గట్టిపడ్డాయేమో, ముందు పళ్ళు మాత్రం గారపట్టి దర్జాగా నిలుచున్నాయి.

'మిమ్మల్ని ఒకటి అడగాలనుంది' చిన్నగా అతనికి మాత్రమే వినబడేటట్టు అన్నాను.

వెంటనే మహదానందంగా 'లంగరు' మార్కు చుట్టను జేబులోంచి తీసి అందించబోయాడు.

'అది కాదు! మీరు అలా తలుపు దగ్గరకు వస్తే చెబుతాను' అన్నాను.

నావైపు అనుమానంగా చూశాడు సీట్లోంచి కదలకుండానే.

ఇక లాభంలేదు! పరిస్థితి విషమిస్తోంది. డైరెక్టుగా చెప్పేశాను నా బలహీనత గురించి. 'మీరు చుట్ట వెలిగిస్తే ఆ వాసన పీల్చాలనుంది' అన్నాను.

ఆయన కళ్ళు మెరిశాయి! 'ఇక్కడ తాగనివ్వరుగా' అన్నాడు నిరాశతో.

'అక్కడ తాగొచ్చు కదా!' అంటూ టాయ్‌లెట్ వైపు చూపించాను పొట్ట తడుముకుంటూ.

అతను ఆనందంగా లేచాడు. ఇద్దరం

టాయ్‌లెట్ వైపు కదిలాం.

నల్లని మొరటు వేళ్ళతో అంతకంటే నల్లని చుట్టను మొత్తం ఓసారి నోటితో తడిపి, దానికున్న తెల్లని లేబుల్ చింపి, ఒక చివర కాస్త్రా కొరికి ఆ ముక్కను బయటకు ఉమ్మేసి చుట్టను నోట్లో పెట్టుకున్నాడు. అగ్గిపుల్ల గీసి దాన్ని వెలిగించి రెండు మూడు సార్లు గట్టిగా పీల్చి గుప్పున పొగ బయటకు వదిలాడు.

అంతే! ఆ పొగ మేఘాలు నా ముఖాన్ని తాకగానే నాలో సంచలనం!

ఆయనవైపు కృతజ్ఞతతో చూసి టాయ్‌లెట్‌లో దూరాను.

❊ ❊ ❊

నేను బయటకొచ్చేటప్పటికి అతను తన సీట్లో కూర్చున్నాడు. నేను వెళ్ళి అతనికెదురుగా చోటు చేసుకుని కూర్చున్నాను. తన అరవై ఏళ్ళ జీవిత కాలంలో నా లాంటి విచిత్ర 'చుట్టాభిమాని' తనకు తారసపడలేదని నా చేతులు పట్టుకుని నన్ను కౌగలించుకున్నంత పని చేసి 'చుట్టోపాఖ్యానం' ప్రారంభించాడు. అతని మాటలు పూర్తిగా విననివ్వకుండా నా ఆనందాన్ని చంపేస్తూ....

"టికెట్ ప్లీజ్!" అంటూ వచ్చాడు టికెట్ కలెక్టర్.

ముందుగా 'చుట్టాయన' తన ముందు జేబులోంచి టికెట్ ముక్క తీసి అందించాడు.

టికెట్‌ను పరీక్షగా చూడబోయి దానికి చుట్టవాసన చుట్టి ఉండడంతో, వెంటనే పంచ్ చేసి గొంగళిపురుగును పొరపాటున పట్టుకున్నట్లు భయపడి టికెట్ ముక్కను పెద్దాయన ఒళ్ళో పడేసి గిర్రున వెనుదిరిగిపోయాడు.

నాతోపాటు అక్కడున్న మిగతావారి టిక్కెట్లు చెక్ చేయకుండానే టి.టి.ఇ. వెళుతుంటే ఆశ్చర్యపోయాను.

బట్టలు నీటుగా వేసుకున్నవాళ్ళ దగ్గర టిక్కెట్లు గ్యారంటీగా ఉంటాయనుకున్నాడేమోనని సరిపెట్టుకున్నాను.

ఇంతలో ఎడమ కిటికీ పక్కన కూర్చున్న ఇద్దరు వ్యక్తులు హఠాత్తుగా లేచి డోరు వద్దకు పరుగెత్తారు.

ఎవరైనా ఆత్మహత్యా యత్నానికి పాల్పడుతున్నారేమో నని నేనూ లేచి హడావిడిగా అటువైపు నడిచాను.

పాపం! చుట్టవాసన పడలేదుగాబోలు ఎదురుగా వాష్‌బేసిన్‌లో టికెట్ కలెక్టర్ డోక్కుంటున్నాడు. ఇందాక సీట్లోంచి లేచిన ఇద్దరూ అతన్ని చెరో భుజం పట్టుకుని పడిపోకుండా కాపు కాశారు.

ఒకరిద్దరు టికెట్ తీయని ప్రయాణీకులు తమ సీట్లో సర్దుకుని కూర్చుంటూ చుట్టాయన వైపు ఆరాధనా భావంతో కృతజ్ఞతా పూర్వకంగా చూశారు. ఎప్పుడు టికెట్‌లెస్ ట్రావెల్ చేసినా 'చుట్టాయన్ని' ఎంచుకుని ఆయన పక్కన కూర్చోవాలన్న కృతనిశ్చయం వారి చూపుల్లో నాకు కనిపించింది.

❊ ❊ ❊

నా బట్టలకు అంటిన సువాసన 'ఉదంతం' విన్న నా సతీమణి 'ఉద్ధరించార్లెండి!' అన్నట్టు నా వైపు చూసి 'ఈ పాడు జబ్బు ఎప్పుడు పోతుందో మీకు' అని సణుగుతూ బట్టలు తీసుకుని బాత్‌రూమ్‌లోకి వెళ్ళిపోయింది.

ఎదుటివాళ్ళు చుట్ట తాగుతున్నప్పుడు కలిగే ఆనందం, వాళ్ళు పొగ వదిలినప్పుడు దాన్ని పీల్చితే కలిగే తన్మయత్వం అనుభవించాలే తప్ప చెబితే అర్థం కావు. అజీర్తికి ఆమడ దూరం ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జబ్బు ఎందుకవుతుందో నాకు అర్థం కాదు.

ఎందరో మహానుభావులు తమ 'చుట్టరికాన్ని', చుట్టానుభవాన్ని ఎంత గొప్పగా వర్ణించారు. ఓ మహానుభావుడు 'చుట్ట మానేయడం చాల తేలిక, నేనిప్పటికీ డెబ్భైసార్లు మానేశాను' అంటూ 'చుట్ట మానడమెలా' అన్న విషయం మీద ఎంత గొప్ప రహస్యాన్ని కనుగొన్నాడు!

మామూలు భావుణ్ణి అయిన నేను ఆ పొగను, పరిమళాన్ని ఆస్వాదించే అలవాటును, ఎలా మానుకోగలను?

❊ ❊ ❊

అసలు ఈ చుట్టాభిమానం నాలో అంకురించి ఇంత అభివృద్ధి చెందడానికి కారణం మా తాతయ్య.

నా బారసాల ముందే అడ్డాల బిడ్డగా ఉన్నప్పుడు గట్టిగా ఏడుస్తుంటే, మా తాతయ్య చుట్టతో, చుట్ట చేతుల్తో నన్ను ఎత్తుకుని గట్టిగా ముద్దు పెట్టుకున్నాడుట. ఆ చుట్ట ఘాటుకో, ఆ బండ ముద్దుకో నేను టక్కున నోరు మూస్తే, మా అమ్మతో పాటు అక్కడున్న అమ్మలక్కలందరూ అవాక్కై నోరు తెరిచారుట.

అప్పటి నుంచి అమ్మ పాలవాసన కంటే, తాతయ్య చుట్ట వాసనతోనే నేను దినదిన ప్రవర్ధమానమై పెరిగానుట!

తాతయ్య నన్ను వీపుమీద ఎక్కించుకుని ఏనుగు ఆట ఆడినా, తోటకు, చెరువుకు, కిరాణా దుకాణానికి ఇలా ఎక్కడికి తీసుకెళ్ళినా ఆయన నోట్లో చుట్ట మాత్రం ఉత్సవ విగ్రహం ముందు దివిటీలా ఎప్పుడూ వెలుగుతూనే ఉండేది.

నన్ను ఆరో ఏట వీధిబడిలో చేర్పించిందీ మా తాతయ్యే!

తాతయ్య కంటే ముందు వచ్చిన పిల్లల తల్లిదండ్రులను పట్టించుకోకుండా, నేనూ, తాతయ్య వెళ్ళగానే హెడ్‌మాస్టారు నన్ను స్కూల్లో అడ్మిట్ చేసుకుని తక్షణం అక్కడి నుండి పంపించేశాడంటే ఆ గౌరవం తాతయ్య నోట్లో ఆరిపోని చుట్టవల్లే నాకు కలిగింది.

తనతో చుట్టరికం లేకపోయినా చిన్నప్పటి నుంచి తనతో కలిసి చుట్ట తాగిన బాల్యమిత్రుడైన మాస్టారి వద్దే నాకు ట్యూషన్ కుదిర్చాడు తాతయ్య.

ఆ మాస్టారు చుట్ట తాగుతూ పెరట్లో

## పాయసం పద్యాలు

### పై చూపుల ఆశ!

ఊహల్తో ఊరిస్తోంది రైతన్నను వర్షం
మబ్బుల దోబూచులాట ఇంకెక్కడి హర్షం
దుక్కి ఆశతో ఆకాశంవైపు రైతు శీర్షం
సుడిగుండాల ప్రశ్నలతో ఆలోచనలు దీర్ఘం

❊ ❊ ❊

ఋతువులు లేవు, వస్తేనే అల్ప పీడనం
తొలకరిగా వర్షం, ప్రకృతికేదో అయిన వైనం
కాలుష్యం కాటు, చెట్లపై వేటు కారణం
ప్రకృతి సమతుల్యతకవసరం జన జాగరణం!

### ముసలి పశువులు

లోకం క్రూరంగా మారింది లేదు మానవత్వం
కన్నవాళ్ళన్న మమకారం జనాల్లో మృగ్యం
ముసలి పశువుల్లా 'హోమ్స్'కు తరలింపు నిత్యం
వాళ్ళు కన్నీళ్ళ పర్యంతమవడం అక్షరసత్యం!

❊ ❊ ❊

తాతా మనవడు సినిమా వస్తోంది గుర్తుకు
కొన్నాళ్ళకు వీడి పరిస్థితీ అంతే మచ్చుకు
కర్మకొద్దీ ప్రాప్తం గ్రహించాలి నేర్చుకు
పశ్చాత్తాపంతో పాపం శమించు 'నప్పుకు'.

**- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి**

# ఆడాళ్లూ మీకు జోహార్లు
కావాలి కమల

## ధైర్యే సాహసే లక్ష్మీ...

రౌడీలు ఏడిపిస్తున్నారనో, ఎవరో బెదిరిస్తున్నారనో స్త్రీలు భయపడి ఏడిచే రోజులు పోయాయి. తమకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి చట్టాన్ని ఉపయోగించుకునే రోజులు వచ్చాయి అనటానికి నేడు ఎన్నో నిదర్శనాలు.

ఫిర్‌జాదిగూడా విష్ణుపురి ఎన్‌క్లేవ్‌లో నివశిస్తున్న కృష్ణవేణి ఇంటి నుండి వచ్చే డ్రైనేజీ విషయంలో తలెత్తిన వివాదం కారణంగా అదే




గ్రామంలో నివసిస్తున్న ఎం.డి.జమాల్, అన్న కొడుకు ఎం.డి. అక్తర్ కృష్ణవేణితో గొడవకి దిగారు. ఇంట్లో వస్తువులను బయట పడేసి బీభత్సం సృష్టించారు. అంతేకాక ఆమెని చంపుతామని బెదిరించారు.

కృష్ణవేణి భయపడి వీళ్ళతో కాళ్ళబేరానికి వచ్చింది అని అనుకుంటున్నారా? ఠాఠ్.... ఠాఠ్... అదేం కాదండి. తిన్నగా పోయి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వాళ్ళని పిలుచుకొచ్చి ఎం.డి. అక్తర్ ఎం.డి. జమాల్ చేసిన బీభత్సాన్ని చూపించింది. వెంటనే పోలీసులు ఆ ఇద్దరు రౌడీలని అరెస్టుచేసి రిమాండు చేశారు. పైగా ఎస్.ఐ. కృష్ణయ్య వెంటనే శ్రద్ధగా దర్యాప్తు కూడా ప్రారంభించి కృష్ణవేణికి న్యాయం జరిపిస్తానని మాట ఇచ్చాడు. ఓ కృష్ణవేణీ నీకు జోహార్లు. వహ్వా... వహ్వా... అంటూ ఆ వీధి ఆడాళ్ళందరూ ఆమెని ప్రశంసించారు.

❃

చెట్టుకింద పాఠాలు చెబుతుంటే పొగమేఘాల్లోంచి పరిమళం నాకు అందక అవి నా చెవికి ఎక్కేవి కాదు. వర్షాకాలంలోనూ, చలికాలంలోనూ గదిలో కూర్చోబెట్టి ఘాటుగా ఆయన వదిలే పొగ నా ముఖాన్ని చుట్టినప్పుడు చెప్పిన పాఠాలు కాంక్రీట్‌లా బలంగా బుర్రలో నిలిచిపోయేవి.

ప్రైవేటు మాస్టారి పాఠాలు అతనికే బోరు కొట్టినపుడు చుట్టల మీద తమాషాగా కథలు అల్లి చెప్పేవారు.

ఉత్తర గోగ్రహణంలో కౌరవులు మూర్ఛిల్లడానికి కారణం అర్జునుని సమ్మోహనాస్త్రం కాదు, చుట్టుపక్కల పొలాల్లో అడ్డగించి ఉన్న గోవులను రక్షించే గోపాల బాలురు కాల్చిన చుట్టల పొగేనని అనేవారు.

పాండవసైన్యం చుట్టలు వెలిగించి కురుక్షేత్రంలో అడుగు పెట్టి వుంటే యుద్ధం, ప్రాణనష్టం తప్పేవని, తాను ఎంతో అభిమానించే భీష్ముడు బతికి హాయిగా బట్టకడుతుండేవాడని చెబుతూ నవ్విస్తుండేవారు.

మా నానమ్మ తాతయ్య 'చుట్ట మహిమ తెలుసుకోవడానికి పెళ్ళయినప్పటి నుంచి ప్రయత్నించి తొమ్మిదేళ్ళలో నవనందుల్లాంటి సంతానాన్ని కని 'వంశము నిలుపుటకే కదా వివాహంబు....' అన్న బలిజేపల్లి లక్ష్మీకాంతంగారి 'పద్య మహిమ'ను మాత్రం తెలుసుకుని ఆ మహిమనే చాటిచెప్పి, చాలా చిన్న వయసులోనే 'కాటిసీను'కు వెళ్ళిపోయిందిట.

నన్ను మా ఆవిడ కసురుకున్నప్పుడల్లా వెంటనే చుట్ట తాగే అలవాటు చేసుకుని తక్షణం ఆమెను కాటిసీనుకు నెట్టేద్దామా అని అనిపిస్తుంటుంది. కానీ ఆడదిక్కు లేని ఇల్లు చుట్టాలపాలై చివరకు చుట్ట తాగేందుకు కూడా డబ్బులు లేని స్థితికి చేరుకుంటుందన్న సత్యాన్ని గ్రహించి వెంటనే ఆ దురాలోచనను నా నుంచి దూరం చేస్తుంటాను.

మా ఆవిడ 'చుట్టోపయోగాలు' తెలుసుకోలేకపోతోందనే నా బాధంతా!

కల్తీ కల్లు తాగి ఆసుపత్రి పాలైన వారున్నారు, కల్తీ సారా తాగి చనిపోయినవాళ్ళున్నారు. కల్తీ చుట్టలు తాగి ఎవరూ చావలేదని తాతయ్య ఊరు చావిడి అరుగుమీద నన్ను ఒళ్ళో కూర్చోబెట్టుకుని పనీపాటు లేని 'మేధావులకు' 'చుట్టోపన్యాసం' చేస్తుండేవాడు.

చుట్టలు తాగే యజమానులున్న ఇంటికి చుట్టాల తాకిడి ఉండదన్నాడు. ఒకవేళ బంధుమిత్రులెవరైనా అనివార్యంగా వచ్చినా వెంటనే తమ కార్యం చక్కబెట్టుకుని ఉడాయిస్తారు తప్ప రాత్రుళ్ళు ఉండే సమస్యే లేదు.

భోజనం, కాఫీ, టిఫిన్లు కాదు కదా, మంచినీళ్ళ ఖర్చు కూడా ఉండదు. ఒకరు వాడిన తువ్వాలు మరొకరు తాకలేరు కాబట్టి అంటువ్యాధులు ప్రబలవు. ఇంటి నౌకర్లు, గుమాస్తాలు, యజమాని ఎదుటబడితే అతని వాగ్ధాటిలోంచి వచ్చే 'పొగాకు పరిమళ వర్షానికి' తామెక్కడ తడిసి ముద్దముద్దవుతామోనని, తాము వెళ్ళి తిట్టించుకోకుండా, యజమానికి తిట్టే అవకాశం ఇవ్వకుండా చక్కగా ఎవరి పనులు వారు చేసుకుపోతారు. రాత్రులు దగ్గు 'చుట్టయోగ ప్రాప్తి' కనుక దొంగలభయం అస్సలుండదు... ఇలా తాతయ్య అనర్గళంగా చుట్టోపన్యాసం చేస్తుంటే 'మేధావులందరూ' నోళ్ళు తెరిచి పొగాకు పరిమళాన్ని ఆస్వాదిస్తూ వినేవారు.

❈ ❈ ❈

తాతయ్య చివరి కోరిక నెరవేర్చింది నేనే.

దేశ రాజధానిలో నేను పనిచేస్తున్నప్పుడు...

'తాతయ్య సీరియస్... వెంటనే బయల్దేరు' అన్న అయిష్టమైన వార్తను నేను ఇష్టపడని, చుట్ట తాగని పోస్టుమేన్ తెచ్చి ఇచ్చాడు.

నేను మా ఊరు చేరుకునే సరికి ఇంట్లో తాతయ్య కొన ఊపిరితో ఉన్నాడు. నన్ను చూడగానే తాతయ్య ముఖంలో బోసినవ్వు విరిసింది. నా చేతిని తన చేతిలోకి తీసుకుని 'రేపొద్దున్న నన్ను తగలెట్టేటప్పుడు కట్టెలతో పాటు కాసిన్ని చుట్టలు కూడా నా చితి మీద పడేయమని మీ నాన్నకు చెప్పలేను. నువ్వయినా చెయ్యరా!'' అన్నాడు.

వలపాక ప్రకాష్